కర్నూలు | నంద్యాల
వార్త
30 మే 2025 శుక్రవారం పేజీలు 4

## జిల్లా నుండి భారీగా మహానాడుకు
# తరలిన టిడిపి శ్రేణులు



**కర్నూలు హాస్పిటల్, మే 29, ప్రభాతవార్తః**
కడప జిల్లా పబ్బాపురంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు-2025 భారీ బహిరంగ సభలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర ్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీలు మీనాక్షినాయుడు, వీరభద్ర గౌడ్, ఎన్ రాఘవేంద్రారెడ్డి, కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి విష్ణువర్ధన్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వర్‌రావు యాదవ్, జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడును కలువడం జరిగింది.

## 230 క్వింటాళ్ల వేరుశనగ
# విత్తనాలు మంజూరు..!
### : మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్

**పెద్దకడబూరు మే 29 ప్రభాతవార్త:**
మండలానికి 230 క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనాలు మంజూరయ్యాయని వేరుశనగ పూర్తి ధర క్వింటాకు 9300 రూపాయలు కాగా రాయితీ 3720 రూపాయలు పోను రైతు 5580 రూపాయలు కట్టవలసి ఉంటుందని తెలిపారు., కందులు 50 క్వింటాళ్ళు కేటాయించటం జరిగిందని ఒక క్వింటాం పూర్తి ధర 10950 కాగా రాయితి రూపాయలు 3285 పోను రైతు 7665 రూపాయలు చెల్లించాలని తెలిపారు ( 30 రాయితీ) కొర్రలు 2 క్వింటాళ్ళు మండలానికి కేటాయించటం జరిగిందని ఒక క్వింటా పూర్తి ధర రూపాయలు 6000 కాగా 3000 రాయితీ పోను 3000 రూపాయలు రైతు కట్టవలసి ఉంటుందని తెలిపారు, జీలుగ 12 క్వింటాళ్ళు కేటాయించడం జరిగిందని (10కేజీల సంచి పూర్తి ధర 1230 కాగా రాయితీ 615 పోను రైతు 615 రూపాయలు కట్టవలసి ఉంటుందని మరియు పిల్లిపేసర క్వింటాం కేటాయించటం జరిగిందని (8 కేజీ సంచి పూర్తి ధర 1440 రూపాయలు కాగా రాయితీ 720 రూపాయలు పోను రైతు 720 రూపాయలు చెల్లించాలన్నారు ఈ అవకాశాన్ని మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు



# సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన రేపటితో.. 9 ఏళ్లు పూర్తి..!

- రాయలసీమ అభివృద్ధికి సీమకు సిద్దేశ్వరం అలుగే జీవజలం
- రాజకీయ చరిత్రలు మారినా.. రాయలసీమ సాగునీరు త్రాగునీరు చరిత్ర మారేది ఎన్నడు
- రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో కృష్ణనదిపై అలుగు నిర్మాణం చేపట్టే వరకు ఉద్యమం





**ఆత్మకూరు,మే29,ప్రభాతవార్త:**
ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన సీమా అభివృద్ధి సంక్షేమం ముఖ్యమని చెప్పే ప్రజాప్రతినిధులు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పేరు ఎంతగానే మౌనం పాటించడం నేటికి 9 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. ఎన్నో సంవత్సరాల నుంచి కృష్ణనదిపై రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే రాయలసీమ ప్రాంత ప్రజలకు 50టిఎంసీల నీరు ఉంటుందనే ఆశయంతో రాయలసీమలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉద్యమాని కొనసాగిస్తున్నారు. రేపు సంగమేశ్వరం సమీపంలో శనివారం ఉదయం 11గంటలకు రాయలసీమ ప్రాంతంలోని కడప, చిత్తూరు, అనంతపురం, నంద్యాల జిల్లాల నుంచి రైతన్నలు పెద్దఎత్తున్న అక్కడికి చేరుకోని ప్రజా బహిరంగసభ ఏర్పాటు చేయన్నారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించేందుకు రాజకీయ చరిత్రలు మారీన రాయలసీమ ప్రజల చరిత్రలు మారడం లేదని చెప్పవచ్చు. రైతన్నల శ్రేయోస్సు కోసం పాటుపడే ప్రభుత్వం మాది అని చెబుకుంటూ సీమ అభివృద్ధిపై పాలకులు నిర్లక్ష్య దోరనిగా కొనసాగిస్తున్నారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతం ఎంతో సశ్యశ్యామలంగా కొనసాగుతుంది. ముఖ్యమంత్రులన ఉంచి ఉప ముఖ్యమంత్రుల వరకు పరిపాలన కొనసాగించిన చరిత్ర రాయలసీమకే దక్కిన్నప్పటికి ఐఏఎస్, ఐపిఎస్, ఎంపిలు, ఎంఎల్ఏలు ఉన్న రాయలసీమ అభివృద్ధిపై పాలకులు చిన్న చూపు నేటికి చూస్తునే ఉన్నారు. 2016 సంవత్సరంలో మే 28వతేదిన కృష్ణనది సమీపంలోని సంగమేశ్వరం దగ్గర రెండు కొండల నడుమ ప్రవహిస్తున్న నీటి సమీపంలో రాయలసీమ ప్రాంతంలోని కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి రైతన్నలు, ప్రజలు అక్కడికి చేరుకోని సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై ప్రజా శంకుస్థాపన పెద్దఎత్తున్న చేపట్టడం జరిగింది. ఎన్‌డిఏ ప్రభుత్వంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడతారా లేదా సీమ ఉద్యమాని అలాగే కొనసాగిస్తారా అనే విషయం తెలియాల్సి ఉంది. రాయలసీమను ఎడారి ప్రాంతంగా చేస్తారా లేక రైతన్నలకు సీమ ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడుతారా అనే విషయం తెలియాల్సి ఉంది. సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి దాదాపు రూ.600కోట్లతో నిర్మాణ పనులు చేపట్టవచ్చిని అప్పటి ఇంజనీరులు ప్రణాళిక సిద్దం చేశారు. కృష్ణనదిపై తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత ఎన్నో ప్రాజెక్టులను ఆ సర్కార్ నిర్మాణం చేపట్టి ఆ ప్రాంతాలు అన్ని సాగునీటితో కలకల లాడుతున్నాయి. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ఉద్యమాలకే సరిపోతుంది తప్పా ప్రజా పాలకులు ముందుకు రావడం లేదు. రాయలసీమ జలసాధన సమితి అధ్యక్షులు బొజ ్జ దశరథరామిరెడ్డి తమ కర్తవ్యం ఎక్కడా నీర్వీర్యం చేయకుండా సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కోసం ఎన్ని తప్పుడు అక్రమ కేసులు బనాయించిన రాయలసీమ రైతులకు, ప్రజలకు సాగునీరు అందించేందుకు పెద్దఎత్తున్న ఉద్యమాని చేపట్టారు. సిద్దేశ్వరం సమీపంలోని కృష్ణనదిపై అలుగు నిర్మాణం చేపట్టేందుకు పాలకులు ముందుకు వస్తారా లేక ఇలాగే ఉద్యమాలను కొనసాగించే విదంగా ఊపిరి పోస్తారా అనే విషయాని వేచిచూద్దాం. ఈనెల 31వతేది శనివారం రోజుల జరిగే సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై రాయలసీమ ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు ఉద్యమకారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

## మహానందీశ్వరుని హుండీ లెక్కింపు..
# రూ.62,17,845 ఆదాయం
### - ఆలయ ఇఓ శ్రీనివాసరెడ్డి

**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి**
పుణ్యక్షేత్రమైన మహానందిలో హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 62,17,845 ఆదాయం లభించినట్లు ఆలయ ఇఓ ఎస్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యనిర్వహణా ధికారి, ఉపకమీషనర్ ఎస్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం అభిషేకం మండపం నందు హుండీలను లెక్కించారు. ఈ సందర్భంగా ఇఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గురువారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 61రోజులు సమర్పించిన హుండీలను లెక్కించా మన్నారు. ఆలయాల ద్వారా రూ.61,59,832, అన్నప్రసాదం హుండీ ద్వారా రూ.26,683, గోసంరక్షణ ద్వారా రూ.31,330తో కలిపి మొత్తం రూ.62,17, 845 ఆదాయం వచ్చిందన్నారు. విదేశీకరెన్సీ కి సంబంధించి అరబ్‌దినార్ ఒకటి, 10డాలర్ ఒకటి, 1డాలర్ మూడు భక్తులు సమర్పించార న్నారు. హుండీ లెక్కింపులో దేవస్థానం ఇఓ మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, నీలకంఠేశ్వరం రాజు, ఇన్‌స్పెక్టర్లు, వెలుగోడు గ్రూపుదేవాల యాల ఇఓ జనార్దన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్లు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలాజీ సేవా సమితి, భ్రమరాంబిక సేవాసమితి, శ్రీరామసేవ ట్రస్ట్ సేవకులు, భక్తులు పాల్గొన్నారని ఇఓ తెలియజేశారు.



## యాగంటిలో డిప్యూటి కలెక్టర్ పూజలు



**బనగానపల్లె, మే 29, ప్రభాతవార్తః**
బనగానపల్లె మండలంలోని యర్రమల్ల కొండల్లో కొలువుదీరిన శ్రీఉమామహేశ్వరస్వామిని డిప్యూటి కలెక్టర్, శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు దంపతులు ఉమా మహేశ్వరస్వామివార్లను గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకోగానే ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మలు స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో స్వామివారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవుడు శర్మ, చిన్న, లోక్‌నాథ్ శర్మ, ప్రవీణ్‌శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భోజన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బిసి



**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి**
మహానాడు సందర్భంగా మైదుకూరురోడ్‌లోని భోజనపాయింటులోని ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి గురువారం పరిశీలించారు. సభకు వచ్చే అతిథులకు వడ్డించే వంటకాలను ప్రత్యేకంగా పరిశీలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి భూమిరెడ్డిరాంగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బహిరం గసభకు వచ్చే పార్టీనేతలు, కార్యకర్తలకు ఆహార పంపిణీ విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాటుచే యాలంటూ మంత్రి నిర్వాహకులకు సూచించారు.

# జగన్నాథ గుట్టు.. పరిశీలన
### : ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా..





**కర్నూలు, మే 29, ప్రభాతవార్త :**
జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడీఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు.. సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు.. అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం , దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయంలో సాంకేతికతను అధికంగా వినియోగించాలి
### – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి**
వ్యవసాయానికి సాంకేతికతను తోడుచేస్తే అధికదిగుబడిని సాధించి వ్యవసాయాన్ని మరింతలాభసాటిగా మార్చుకోవచ్చునని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ, కృషివిజ్ఞానకేంద్రం శాస్తవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞా నాన్ని వినియోగిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. వాటిని రైతులు పెద్దఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 49 రైతు గ్రూపులకు



డ్రోన్స్ అందజేశామన్నారు. రైతు ఒక ఎకరా పిచికారి చేయడానికి 3నుంచి 4గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరా కేవలం పదిని మిషాల్లో పిచికారి పూర్తి చేసే అవకాశముంటు దన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80శాతం వరకు రుణాలు అందిస్తున్నారన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపునకు అవసరమైన శిక్షణ అందిస్తారన్నారు. జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35లక్షలకు పెంచేలా ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 42శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందన్నారు. మహానంది మండలం లో రైతు తలసరి ఆదాయయం రూ.3.60లక్షలు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధికశాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్‌కంటెంట్, సూక్ష్మపోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అంతకు ముందు కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత డా.సూగన్న, కెవికె శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పిడి రత్నకుమార్, నంద్యాల ఎడిఎ రాజశేఖర్, తహశీల్దారు, ఎంపిడిఓ, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, గ్రామరైతులు, తదితరులు పాల్గొనా ్నరు.

# జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం




**కర్నూలు హాస్పిటల్, మే 29, ప్రభాతవార్తః**
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నందు జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్‌లైన్ స్కానింగ్‌కేంద్రాల రిజిష్టేషన్, రెన్యువల్ కొరకు వచ్చిన అప్లికేషన్స్ కమిటీ అమోదం కొరకు ప్రవేశపెట్టడం జరిగింది. వీటిని జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సభ్యులు పరిశీలించారు. తదుపరి కలెక్టర్ అద్వర్యంలో జరిగే జిలా ్లస్థాయి మల్టిమెంబర్ అప్రాప్రియేట్ అథారిటి కమిటీ అమోదం కోసం పంపడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యత సరైన వివాహ వయసుపై అవగాహన కొరకు ఎన్‌జిఓ సహాయంతో అడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల యందు మరియు డిగ్రీ ఇంటర్ నర్సి ంగ్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్కానింగ్ సెంటర్స్‌పై సాధారణ తనిఖీలు, అకస్మిక తనిఖీలు నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు జిల్లా నోడల్ అధికారి డా.నాగప్రసాద్ బాబు, పిడియాట్రిక్ ప్రొఫెసర్ మరియు హెచ్ఓడి డాక్టర్ విజయనందబాబు, రెడియోలాజీ ప్రొఫెసర్ డాక్టర్ రాధరాణి, గైనకాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మేమింతే మారం..
# మేము వచ్చిందే సమయం..!
### - 11.15 అయిన రాని సిబ్బంది

**ఏ పాలకులు వచ్చిన పోయినా మేమింతే మారం.. కార్యాలయానికి మేము వచ్చిందే షెడ్యూల్ టైమ్ అనే రీతిలో పట్టణంలోని సచివాలయాల సిబ్బంది తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.**

**నందికొట్కూరు,మే 29,ప్రభాతవార్త:**
గురువారం 11.15 గంటలు అయిన పట్టణంలోని పలు సచివాలయాలు సిబ్బంది లేక బోసి పోసిపోయి దర్శన మిచ్చాయి. 14 సచివాలయాలు పని చేస్తున్నాయి. ప్రతిరోజు వివిధ పనుల మీద వచ్చిన వారు గేటు వద్ద పడిగాపులు కాస్తు కనిపిస్తున్నారు. అసలు సచివాలయాలు ఎవరి పర్యవేక్షణ చేస్తున్నారో ఫిర్యాదు ఎవరికి చేయాలో తెలియక ప్రజలు సిబ్బంది వచ్చేంత వరకు వేచి ఉండిపోవలసి వస్తుందని వాపోతున్నారు. సమయపాలన పాటించండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అంధించండి అంటూ ప్రభుత్వ ఉన్నతాధికారులు చెబుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఓ సచివాలయలో సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో ఉల్లాసంగా ఆటలాడుకుంటున్న సంఘటన వైరల్ కావడం విశేషం. ఇప్పటికైన పర్యవేక్షించాలి ్న అధికారులు తగు చర్యలు తీసుకొవాలని ప్రజలు, వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.



# ట్రంప్‌కు బయపడి మోడీ కాల్పుల విరమణ చేశారు

- రాష్ట్రాల హక్కులను బిజెపి అణచివేస్తోంది
- పాములపాడు సిపిఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్యే గపూర్



**పాములపాడు రూరల్, మే 29, ప్రభాతవార్త :** అపరేషన్ సింధూర్‌ను ట్రంప్ అదేశాల మేరకు మోడీ కాల్పుల విరమణ చేశారని సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ మధు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే గఫూర్‌లు అన్నారు. గురువారం పాములపాడు మండల కేంద్రంలో నూతనంగతా నిర్మించిన సిపిఎం పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎంపీ మధు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్, సిపిఎం సీనియర్ నాయకులు రాజశేఖర్‌లు రిబ్బన్‌కట్‌చేసిప్రారంభించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు బి రామేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మధు మాట్లాడుతూ నరేంద్రమోడీ ఉగ్రవాదులపై జరిపిన కాల్పులను ట్రంప్ అదేశాల మేరకు విరమించారని పహాల్గాంలో జరిగిన ఉగ్రవాదుల కాల్పుల సన్నివేశాన్ని దేశంలో అందరిని కలిచివేసిందన్నారు. ఉగ్రవాదాన్ని పూరి _గా ఏరివేయడంతో కేంద్రప్రభుత్వం విఫలమయిందన్నారు. నరేంద్ర మోడీ ప్రతిపక్షాలను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్రప్రభుత్వం హరిస్తుందన్నారు. కేరళ, తమిళనాడు, రా ష్ట్రాల బిల్లులను గవర్నర్ అమోదించడం లేదని సుప్రీం కోర్టుకు రాష్ట్రప్రభుత్వాలు వెళ్లడంతో మూడు నెలల్లో అమోదించాలని తీర్పునిచ్చిందన్నారు. రాష్ట్రాలకు న్యాయం జరగాలని, దేశంలోని అన్ని రా ష్ట్రాలకు సమన్యాయం జరగాలని నాడు తెలుగుదేశంపార్టీని స్థాపించి ఎన్టీఆర్‌దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలకు న్యాయం జరగాలని పోరాటం చేశారన్నారు. నేడు చంద్రబాబు నాయుడు రెండు నాల్కల దోరణితో వ్యవహారిస్తున్నారని మోడీని తిట్టిన వ్యక్తి మోడీని పొగుడుతున్నారన్నారు. ఈవిషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో అదానితో విద్యుత్ ఒప్పందాలను యూనిట్ ద్వారా రూ.1.65 పైసలు ఉన్నయూనిట్ ధరను రూ.4.69లకు అదానితో ఒప్పందం చేసుకున్న జగన్‌పై అనాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు విమర్శించారని నేడు ప్రభుత్వం వచ్చాక అదే ఒప్పందాన్ని చంద్రబాబు కూడ అదేఒప్పందాన్ని అమలుచేస్తున్నారన్నారు. జగన్‌ప్రభుత్వంలో మద్యం కేసులో చాల మంది అధికారులు కేసుల్లో ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వాలు అయిన కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. నిరంతరం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం, రైతు సమస్యలపై పనిచేస్తున్న సిపిఎం పార్టీ మండల కేంద్రంలో కార్యాలయంనిర్మించుకోవడం వాటి సమస్యలపై పనిచేసేందుకు మరింత ముందుకు వెళ్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే గఫూర్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రాంతం సీపీఎం పార్టీ ఉద్యమాలు ఎంతో బలంగా రామకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఈప్రాంతానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. ఎత్తిపోతల పథకాలను సాధించడం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం 2014కు ముందు అధికారంలోకి వచ్చాక ప్రతివ్యక్తికి రూ.15 లక్షలు వారి అకౌంట్‌లో వేస్తామని నరేంద్రమోడీ చెప్పారన్నారు. 11 సంవత ్సరాలు అయినప్పటికి ఆవాగ్దానం నేరవేరలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. కార్మికుల వేతనాలు పెంచడం లేదని మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం విఫరితంగా పెంచుతున్నారన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మాట్లాడుతూ టిడిపిప్రభుత్వం అధికారం చేపట్టి సంవత ్సరం పూర్తి అయినా ఇచ్చిన హామిలను నెరవేర్చడం లేదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆసమస్యలపై ప్రజల సహకారంతో ఉద ్యమాలు చేపడతామన్నారు. ఏ రాజశేఖర్ మాట్లాడుతూ ఈప్రాంతంలో సిపిఎం పార్టీ అనేక ఉద్యమాలు చేసిందని ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషిచేసి సమస్యలను పరిష్కరించిందని సిపిఎం పార్టీకార్యాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈప్రాంత సమస్యల కొరకు మరింత ఉద్యమిస్తామని తెలిపారు ఈకార్య క్రమంలో సిపిఎం పార్టీ జిలా కార్యవర్గసభ్యులు నాగేశ్వర్‌రావు, ఏసురత్నం, సీనియర్ నాయకులు నాగేంద్రుడు,నెమలి చంద్రశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాయకులుసామన్న, వెంకటేశ్వర్‌రావు, రణధీర్, నరసింహానాయక్, సుదాకర్,రాం నాయక్, బాలయ్య మేకల రాజు, సిపిఎం పార్టీ జిల్లా, మండలాల వివిధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2న నిరసనను జయప్రదం చేయండి సిపిఐ

**వెల్దుర్తి, మే 29,ప్రభాతవార్త**



వెల్దుర్తి మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీన జరిగే నిరసన కార్యక్రమం కు ప్రజలు హాజరు కావాలని సిపిఐ మండల కార్యదర్శి టి. కృష్ణ పిలుపు నిచ్చారు. గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను ఆయన గురువారం అతికించడం జరిగింది

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

– కతోలిక విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు

**ఆదోనిలీగల్, మే29, ప్రభాతవార్త;**

నిరుద్యోగ యువతీ, యువకులు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదోని మండిగిరి కతోలిక విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదీన పట్టణంలోని మండిగిరి ఆర్‌సీఎం చర్చ్‌లో జాబ్‌మేళా సదస్సులు ఉంటాయన్నారు. కీ.శే. గల్లెల జోజప్ప జ్ఞాపకార్థంగా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ ఆపై చదివిన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9866181528 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# బెలూం గుహల.. అందాలు..!

**ఆంధ్రప్రదేశ్ రాయలసీమలోని నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు.ఇప్పుడు కనుమరుగైన చిత్రావతి నది వల్ల నిత్యం ఉండే భూగర్భ జలాల ప్రవాహం వల్ల కొన్ని వేల సంవత్సరాల కాలంలో సహజంగా ఏర్పడిన గుహలు ఇవి. ఇవి ఎర్రమల ప్రాంతంలోని సున్నపురాతి నిల్వలలో ఏర్పడిన గుహల సముదాయంలో భాగం. ఈ సముదాయంలోని మరి కొన్ని గుహలు బిళ్ళ సురగం, సన్యాసుల, యాగంటి, యెర్రజరి, ముచ్చట్ల చింతమాను గుహలు. ఒక అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా అలరారే ప్రత్యేకతలు ఎన్నో బెలూం గుహల సొంతం. పొడవైన సొరంగమార్గాలు, జాలువారే శిలాస్ఫటికాలు, రకరకాల శిలాకృతులు, అడుగడుగునా అబ్బురపరిచే అద్భుతాలు బెలూం గుహల ప్రత్యేకత. ముఖద్వారం కంటే 46 మీ. లోతున ఉండే పాతాళగంగ ఈ గుహల్లోకెల్లా లోతైన ప్రదేశం.ఈ గుహల మొత్తం పొడవు 3,229 మీ.**






**చరిత్ర :** బెలూం గుహలు పది లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడినవని నిపుణుల అభిప్రాయం.సా.శ..పూ. 4,500 సంవత్సరాల ప్రాంతంలో అక్కడ మానవుడు నివసించినట్లు గుహల్లో లభించిన మట్టిపాత్రల ద్వారా తెలుస్తోంది. 1884లో మొదటిసారిగా రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనే ఆంగ్లేయుడు బెలూం గుహల ఉనికి గురించి ప్రస్తావించాడు.తరువాత దాదాపు ఒక శతాబ్దం వరకు వాటి గురించి ఎవరి ద్వారా ప్రస్తావన జరగలేదు. 1982లో డేనియల్ గెబావర్ నాయకత్వంలో గుహలకు సంబంధించిన జర్మన్ నిపుణుల బృందం వీటిని సందర్శించి, పరిశీలించింది. బెలూం గుహల ఉనికి గురించి ఈ బృందం ద్వారానే బయటి ప్రపంచానికి ప్రముఖంగా తెలిసిందని చెప్పవచ్చు. ఈ బృందానికి రామస్వామిరెడ్డి, చలపతిరెడ్డి, మద్దులేటి అనే ముగ్గురు స్థానికులు సహకరించారు. 1988లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని రక్షిత స్థలంగా ప్రకటించింది. 2002 ఫిబ్రవరి నుంచి బెలూం గుహలను సందర్శించడానికి ప్రజలను అనుమతించారు.అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ గుహలను, చుట్టుప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పరుస్తోంది. 1985లో బెలూం గుహలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. 1999లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అధీనంలోకి వచ్చిన ఈ గుహలలో పర్యాటకుల కోసం 1.5 కిలోమీటర్ల దూరం వరకు సిమెంట్, స్లాబ్ రాళ్ళతో నడవటానికి అనుకూలంగా దారి నిర్మించారు.

గుహల అభివృద్ధి, విశేషాలు

సహజత్వానికి లోపం రాకుండా బెలూం గుహల అందాలు ద్విగుణీకృతమయ్యే విధంగా విద్యుత్ దీపాలను అమర్చారు. దిగుడు బావి మాదిరిగా ఉన్న ప్రవేశద్వారాన్ని పూర్తి రూపురేఖలు మార్చేసి, భూమికి 20 మీటర్ల అడుగున ఉన్న గుహల్లోకి వెళ్లేందుకు మెట్లు నిర్మించారు. గుహల లోపల పర్యాటకులు ఆక్సిజన్ కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు లోపలికి గాలిని పంపే ఆక్సిజన్ బ్లోయర్లు ఏర్పాటుచేశారు . గుహల్లోపల ఫౌంటెన్, కృత్రిమ కొలను ఏర్పాటు చేయటంతో, గుహలు మరింత అందాన్ని సంతరించుకున్నాయి. 2002లో బెంగళూరులో నిర్వహించిన పర్యాటకం అండ్ ట్రావెల్ ఫెయిర్‌లో బెలూం గుహలు అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా నిలిచాయి.గుహల అభివృద్ధికి గానూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థకు 2003లో భారత ప్రభుత్వం నుంచి నేషనల్ పర్యాటకం పురస్కారం లభించింది.

లూం గ్రామ సమీపంలో గల చదునైన వ్యవసాయ భూమి అడుగున ఈ గుహలు ఉన్నాయి. ఈ గుహలకు దిగుడు బావి వంటి మూడు దారులు ఉన్నాయి. మధ్యలో ఉన్న దారి గుహల్లోకి ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతోంది. ఈ గుహల్లోకి వెళ్లేదారి బిలంలా ఉంటుంది. దాంతో వీటిని బిలం గుహలుగా పిలిచేవారని, అదే పేరు కాలక్రమంలో బెలూం గుహలుగా మారిందని భావిస్తున్నారు. బెలూం గుహలు విశాఖపట్నం జిల్లాలోని బొర్రా గుహల కంటే పొడవైనవి. వీటిలో పొడవాటి మార్గాలు, విశాలమైన ఛాంబర్లు, మంచినీటి గ్యాలరీలు మొదలైనవి ఉన్నాయి. గుహల పైకప్పు నుంచి కిందికి వేలాడుతున్న స్పటికాల వంటి శిలాకృతులను ఖిస్టాలక్ టైట్‌ఖి లని, కింది నుంచి మొలుచుకొని వచ్చినట్లు కనపడే ఆకృతులను ఖిస్టాలగ్ మైట్‌ఖి లని అంటారు. వీటి రకరకాల ఆకారాలను బట్టి, స్థానికులు వీటికి కోటిలింగాలు, మండపం, సింహద్వారం, పాతాళగంగ వంటి పేర్లు పెట్టి పిలుస్తున్నారు. సహజసిద్ధంగా ఏర్పడిన శివలింగం పర్యాటకులను భక్తిభావంలో ముంచుతుంది.

**చారిత్రక ప్రాముఖ్యత**

ఈ గుహల్లో ప్రచీన కాలంలో జైన, బౌద్ధ భిక్షువులు నివసించేవారనడానికి ఆధారాలున్నాయి. ఇక్కడ లభ్యమైన బౌద్ధమత అవశేషాలను అనంతపురంలోని మ్యూజియంలో ఉంచారు. బౌద్ధశకానికి పూర్వం నాటి పాత్రలు కూడా లభించగా అవి సా.పూ.4500 నాటివని ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) గుర్తించింది.

**జీవశాస్త్ర విశేషాలు**

అంధ్రాకాయిడ్స్ వర్గానికి చెందిన ఒక కొత్త ఆంత్రపాడ్‌ను పాతాళగంగ చేంబర్లో గుర్తించారు. కంటికి కనపడని ఈ చిన్న జీవికి అంధ్రాకాయిడ్స్ గెబావరి అనే పేరు పెట్టారు.గుహల్లోని ముఖ్య భాగాలు

సింహద్వారం శిలాస్ఫటికాలతో సహజంగా ఏర్పడిన సింహం తల ఆకారంలోని తోరణం

కోటిలింగాల గది ఇక్కడ వేల కొద్దీ శిలాస్ఫటికాలు శివలింగాల ఆకృతిలో ఏర్పడి చూపరులను అబ్బురపరుస్తాయి.





# భూ కబ్జాదారుల కోరుకు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంపర్పాటు

: తీర్మానం నెంబర్ 485 ను రద్దు చేయాలని హిందూ రుద్ర స్మశాన వాటిక నాయకులు డిమాండ్.




**ఎమ్మిగనూరు రూరల్ మే 29 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలో యాదవ్ సంఘము కార్యాలయం తాలుక అధ్యక్షులు అడ్వొకేట్ నారాయణ అధ్యక్షతన 22 కులాల హిందూ రుద్ర స్మశానవాటిక నాయకులు అత్యవసర విలేకరుల సమావేశం లో మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏర్పాటు చేసిన తీర్మానం నెంబర్ 485 ను రద్దు చేయాలని అలాగే హిందూ స్మశాన వాటిక భూమి సర్వేనెంబర్ 183/తీ మీదుగా 31/03/2023వ తీర్మాణం నెంబర్ 485ని మున్సిపల్ కౌన్సిల్లో 53వ అంశంగా 30 అడుగుల రోడ్డును 17వ వార్డు ప్రజల స్థలాలకు సౌకర్యంగా ఏర్పాటు చేయుటకు ఆమోదించిన తీర్మాన అంశంపై కుల సంఘాల ప్రతినిధులైన తీలి నారాయణ, గణేష్,పాండురంగ స్వామి, మాధవస్వామి,మెకానిక్ కురుబ బీరప్ప, పూజారి లక్ష్మన్న, వీరేష్,దస్తగిరి, శేఖర్, కన్నయ్య, వడ్డే మల్లేష్, నాగరాజ యాదవ్ లుడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కులాల జనాభా సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక భూమియే సరిపోవట్లేదు అలాంటిది 17వ వార్డు ప్రజల రాకపోకల కొరుకు అంటూ కొంతమంది భూ కబ్జాదారుల కొరకు మున్సిపల్ కౌన్సిల్లో ఆమోదించిన తప్పుడు తీర్మానం నెంబర్ 485 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రేపు జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ 485 తీర్మానాన్ని రద్దు చేయనీయెడల మా కుల సంఘాల ప్రతినిధులు,జన సమూహంతో కలసి ఉద్యమాలు ఉవ్వేత్తున దశలవారీగా మునిసిపల్ పాలకపక్షానికి, అధికారులకు వ్యతిరేకంగా తీవ్రతరం చేస్తామని లేని పక్షములో అధికార,ప్రతిపక్ష నాయకుల ఇళ్లను కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవియాదవ్, కుమ్మరి వెంకటేష్, పండుకుర రంగన్న, జగ్గాపురం ఉరుకుందు,గిడ్డయ్య, నరసింహులు, వీరేష్, తిప్పన్న, భీమన్న, నాగరాజు పాల్గొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ద్వారా రైతులకు అవగాహన..!

: హాజరైన శాస్త్రవేత్తల బృందం



**పెద్దకడబూరు మే 29 ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 29 నుండి జూన్ 12 వ తేది వరకు రైతుల వద్దకు వెళ్లి వారికి ఖరీఫ్ పంటల సాగులో పాటించవలసిన సాగు పద్ధతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాలు , మట్టి పరీక్ష ఆధారంగా పంట ఎంపిక కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పై రైతులకు అవగాహన కల్పించనున్నారు గురువారం వికసిత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన కేంద్రం, బనవాసి శాస్త్రవేత్తల బృందం మండల పరిధిలో తారాపురం మరియు పెద్దకడబూరు గ్రామాలలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కే.శ్రీలత (డి. పి. డి ఆత్మా, కర్నూల్ ), డా . కె . అశోక్ కుమార్ సీనియర్ శాస్త్రవేత్త , వ్యవసాయ పరిశోధన స్థానం , నంద్యాల, కృషి విజ్ఞాన శాస్త్రావేత్తలు టి. చందన, పి. మోనిక, తేజ, పెద్దకడుబురు మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు యస్.జబీ ఉల్ల , యం శ్వేత, సి.ఇందు పాల్గొన్నారు ఈ సందర్భంగా శాస్త్రావేత్తలు మరియు అధికారులు మాట్లాడుతూ మిరప, కంది , ప్రత్తిలో , చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులు గురించి వివరించారు , మండల వ్యవసాయ అధికారి యం.వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన అందించబోయే పథకాలు గురించి తెలిపారు . డా . టి . శ్రీ చందన , శాస్త్రవేత్త (విస్తరణ విభాగం), కేవీకే గురించి కేవీకే అందిస్తున్న విస్తరణ సేవల గురించి తెలిపారు , ఎన్ . తేజ కుమార్ , కేవీకే బనవాసి , మట్టి నమూనాలు సేకరణ మరియు ప్రాముఖ్యత రైతులు వ్యవసాయ సాగులో పాటించవలసిన పద్ధతులు తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు

## రాష్ట్రవ్యాప్త ఆందోళనలు జయప్రదం చేయండి..

: ఇంటి స్థలాల కోసం జూన్ 2 న సీపీఐ ఆధ్వర్యంలో...

**వెల్దుర్తి, మే 29,ప్రభాతవార్త :** సీపీఐ పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ జూన్ 2 తేదీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాను విజయవంతం చేయాలని వెల్దుర్తి సిపిఐ మండల కార్యదర్శి టీ కృష్ణ. ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏసన్న ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి ఆటో యూనియన్ నాయకులు కోకిల రాజు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు అనిల్ లు పిలుపు నిచ్చారు. గురువారంనాడు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆందోళనకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, రైతులకు పెట్టుబడుల క్రింద ఇస్తామన్న 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖతాలో జమచేయాలన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జూన్ 2 తేదీ ఎమ్మార్వో కార్యాలయాల ముందు జరిగే ఆందోళనలో అధిక సంఖ్యలో ప్రజలు , సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు



# మహిళల భద్రతకు శక్తిపై విస్తృత అవగాహన

- శక్తియాప్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించిన శక్తిటీబృందాలు - రోడ్డు ప్రమాదాలు, సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన



**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్‌గుప్తా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా సూచనలతో నంద్యాల పట్టణంలోని శక్తిటీం బృందాల సహకారంతో నంద్యాల పట్టణంలోని ముఖ్యమైన కూడళ్ళు, షాపింగ్‌మాల్స్ లలో మహిళల భద్రతకు 7993485111 ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన వాట్సాప్ యాప్ గురించి, శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించ వలసిన ట్రోల్‌ఫ్రీ నెంబర్లపై అవగాహహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు. ,చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ తీసుకొచ్చిన శక్తియాప్ అత్యంత ప్రజాదరణ పొందింది. మహిళల భద్రతకు పెద్దపీటవేస్తూ ఉమెన్ అండ్ చైల్డ్‌సేఫ్టీ వింగ్ శక్తి వాట్సాప్ నెంబరు 7993485111 అందుబాటులోనికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సాప్ నెంబరు కాల్(వీడియో, నార్మల్‌కాల్)మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోలు రూమ్‌నకు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీం సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదు కుంటుందన్నారు. 24/7 ఈనెంబరు అందు బాటులో ఉంటుందన్నారు. సాంకేతిక సహాయంతో మహిళలు, చినా న్నరులపై జరిగే అఘాయిత్యాలకు చెక్‌పెడతామన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ ప్రభుత్వం వారు మహిళల భద్రతకు 7993485111 ఏర్పాటుచేసిన వాట్స్‌యాప్ నెంబరు కలిగి ఉండాలని, శక్తియాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసి సెల్‌ఫోన్‌లో నిక్షిప్తం చేసుకోవాలన్నారు. తద్వారా ఆపద సమయంలో తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అలాగే ఈ యాప్‌ను ఏవిధంగా ఉపయోగించాలి అన్నది వివరించారు. ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలు బాల్యవివాహలు, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా వాటిని వినియోగించినట్లయితే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్‌ఫోన్‌లలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే అవాంఛిత సందేశాలు, లింకులను క్లిక్ చేయకూడదనా న్నరు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకువివరాలు ఎవరితోను షేర్‌చేయరాదన్నారు. ఎవరైనా సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని సూచించారు.

# రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి ఖర్చులు తగ్గించుకోవాలి



**నందికొట్కూరు, మే 29, ప్రభాతవార్త:** రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని శాస్త్రవేత్తలు తెలిపారు. గురువారం మండల పరిధిలోని అల్లూరు, శాతనకోట, మల్యాల గ్రామాల్లో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశోధన మండలలి శాస్త్రవేత్త డా.శ్రీనువాసు, కేవీకే శాస్త్రవేత్తలు బాలరాజు,రవిగౌడ్ మాట్లాడుతు రైతులు ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు. ఇందులో భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదును, మొక్కజొన్న, కంది, వరి, సోయాబీన్ పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగళ్ళు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయశాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి షేక్షావలి,డి.ఆర్.సి.హేమలత, ఉద్యాన అధికారి తేజస్వని, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడుకు బయలుదేరిన చిన్నకంబలూరు టిడిపి నాయకులు




**రుద్రవరం, మే 29, ప్రభాతవార్త:** మండలపరిధిలోని చిన న్నకంబలూరు, అప్పనపల్లె గ్రామాల నుంచి కడపలో జరిగే మహానాడుకు గురువారం ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు చిన్నకంబలూరు జంగాపెద్దపుల్లారెడ్డి ఆధ్వర్యంలో జంగావెంకటేశ్వరరెడ్డి సారథ్య ంలో చిన్నకంబలూరు, అప్పనపల్లె గ్రామాల నుంచి రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడపలో నిర్వహించే మహానాడుకు అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులతో కడపకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జంగాసుదర్శనరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చాకలినాగయ్య, ఏడవలిశ్రీనివాసులుయాదవ్, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దకంబలూరు గ్రామం నుంచి మాజీ సర్పంచ్ ఎర్రం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు, నాయకులు బయలుదేరివెళ్లారు. డి.కొట్టాల గ్రామం నుంచి తెలుగుదేశం నాయకులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాగిరెడ్డి సారథ్యంలో కార్యకర్తలు,అభిమానులతో మహానాడుకు తరలివెళ్లారు. మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తండోపతండాలుగా మహానాడుకు తరలివెళ్లారు.

# కూరగాయల మార్కెట్‌లోని కాలువల్లో పూడిక తొలగింపు



**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లోని కాలువల్లో ఎట్టకేలకు పూడిక తొలగిస్తున్నారు. నిర్వహణ సరిగా లేక దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మార్కెట్ పరిసరాల్లో వేసిన వ్యర్థాలతో వచ్చే వాసనను భరించలేక ప్రజలు ఇబ్బందుల నడుమ మారె ్కట్‌కు వచ్చి కూరగాయాలు కొనుగోలు చేసేవారు. వార్డు కౌన్సిలర్ అబ్దుల్‌మజీద్ కాలువల్లో పూడికతీయాలని పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారులు ప్రత్యేక సిబ్బందితో గురువారం నుంచి మార్కెట్‌లోని కాలువల్లో పూడిక తీసే పనిలో నిమగ్నమయ్యారు. మార్కెట్ ప్రాంతంలో అధికారులు పర్యటించడంతో వ్యాపారులు, ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అబ్దుల్‌మజీద్ మాట్లాడుతూ ప్రతిరోజు మార్కెట్‌లోని వ్యర్థాలను మున్సిపాల్టీ సిబ్బంది తొలగిస్తున్నారన్నారు. సిబ్బంది వెళ్లినా తర్వాత కుళ్లినపండ్లు, తదితర వాటిని వేయడంతో మార్కెట్ పరిసరాలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయన్నారు. మార్కెట్‌లోని వ్యాపారులు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండ టబ్బులను ఏర్పాటుచేసుకుని అందులో వేయాలన్నారు. పరిసరాల పరిశు భ్రతకు శానిటేషన్ సిబ్బందికి వా ్యపారులు సహకరించాలని కోరారు. కాలువల్లో కుళ్లిపోయిన పండ్లు, కూరగాయాలు, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్‌కవర్లు వేయవద్దని సూచించారు. వర్షాకాలం కావడంతో వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే దుర్గంధభరితమైన అపరిశు భ్ర వాతావరణం నెలకొంటుందన్నారు. మార్కెట్‌లోనే కాకుండ నంద్యాల మున్సిపాల్టీలోని అన్నివార్డుల్లో ప్రజలు చెత్తావేదారాన్ని కాలువల్లో వేయండ డస్ట్‌బిన్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు. రోడ్లపై వ్యాపారం చేసే చిరువ్యాపారులు బండ్లవద్ద డస్ట్‌బిన్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఎవరికి వారు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు చేయూతను అందించాలని అబ్దుల్‌మజీద్ కోరారు. మార్కెట్‌లో పూడికను తొలగించేందుకు ప్రత్యేక చొరవచూపిన కౌన్సిలర్ అబ్దుల్‌మజీద్‌ను పలువురు అభినందిస్తున్నారు.

# రైతులకు పూర్తి సబ్సిడితో విత్తనాలు ఇవ్వాలి



**నందికొట్కూరు, మే 29, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండడంతో రైతులకు మేలు రకమైన మొక్కజొన్న, పత్తి, మినుము, కంది, ఉల్లి, మిరప, వరి,విత్తనాలను పూర్తి సబ్సిడితో అంధించాలని సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్, అఖిల భారత కిసాన్ మహాసభ,ఎం.పి.సి(యు)సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్తానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ధర్న చేసి ఏఓ టెక్నికల్ అసిస్టెంట్ కలిమున్నిషా, ఏఈఓ పార్వతిలకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు పి.వేంకటేశ్వర్లు, లాజరస్ మాట్లాడుతు 2025 సీజన్‌లో ముందుగానే వర్షాలు కురుస్తుండడంతో రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు సిద్దంగా ఉంచాలని,నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారస్తులపై ఉక్కుపాదం మోపాలని, నంద్యాల ప్రాంతంలో నకిలీ విత్తనాలకు అడ్డగా మారిందని, దీనిపై అధికారులు గట్టి చర్యలు తీసుకొని చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతులకు, కౌలు రైతులకు బ్యాంక్ ద్వారా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌తో సంభంధం లేకుండా మంజూరు చేసి రైతుల రుణాలలను రీ షెడ్యూల్ చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు మద్రిస్వామి, బీబీ, లక్షిదేవి, ముత్తజాబీ తదితరులు పాల్గొన్నారు.

# బుడగజంగాల హాస్టల్‌కు ప్రభుత్వం స్థలం కేటాయించాలి

- తూర్పాటి మనోహర్



**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రమైన నంద్యాలలోని నందమూరి నగర్‌లో ఉన్న బేడ బుడగజంగాల అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్‌ను ఆ కుల రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటిమనోహర్ గురువారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అక్కడి వసతులు, సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం బుడగజంగాల హాస్టల్‌కు ప్రభుత్వస్థలంలో భవనం నిర్మించాలని ఆర్‌డిఓ, సమగ్రశిక్ష అభియాన్ ఎపిసి ప్రేమంత్‌కుమార్‌లకు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం తూర్పాటిమనోహర్ మాట్లాడుతూ బుడగజంగం పిల్లలు భిక్షాటనకు దూరమై బాగా చదివి మంచి భవిష్యత్తును పొందాలన్నారు. ప్రస్తుతం హాస్టల్‌లో 140 దాకా విద్యార్థులు చదువుకునే అవకాశముందన్నారు. ఒకటవ తరగతి నుంచి పదవతరగతివరకు చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కార్యదరి సుబ్బరాయుడు, రాజేశ్వరమ్మ, ఎస్.జమ్మన్న, నంద్యాల అధ్యక్షులు టి.సుధాకర్, గిరిధర్, శిరసాలసుంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



**రుద్రవరం, మే 29, ప్రభాతవార్త:** మండలంలోని చి త్రేనిపల్లె గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బందితో సమావేశమై మనమిత్ర క్యాంపెయిన్ సర్వే, వర్క్‌ఫ్రం హోం, హౌస్‌ఓల్డ్ జియోట్యాగింగ్ సర్వే, ఆధార్ లేని పిల్లల వివరాలు, వాహనమిత్ర ఆధార్ సీడింగ్, పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, డెయిలీ అటెండెన్సు ఇన్- అవుట్, పెండింగ్ ఇకెవైసి, అంతర్జాతీయ యోగా రిజిస్ట్రేషన్, తదితర వాటికి సంబంధించి సర్వే వివరాలను తెలుసుకున్నారు. సచివాలయంలో అన్నిరికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. ఒక రోజు ముందుగా పెన్షన్లు:రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ మాసానికి సంబంధించి ఒకరోజు ముందుగా ఈనెల 31న పెన్షన్లు పంపిణీచేస్తారని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి గ్రామాల్లో ఈ విషయాన్ని దండోరా, టామ్‌టామ్ ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. పెన్షన్ల మొత్తానికి సంబంధించి డబ్ల్యుఇఎలు డ్రాచేసుకోవాలని సూచించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**మంత్రాలయం, మే 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారిణి డా.ఉమ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా మంత్రాయలంలోని సంచార చికిత స్స కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారిణి ఆరోగ్య కార్యకర్తల రిజిస్టర్‌లను పరిశీలన చేశారు. గర్భవతుల ఎంఎల్‌పి కార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఏబిహెచ్ఏ ఐడిలను, ఎన్‌సిడి-సిడిలను పెంచాలని తెలియజేశారు. ఈహెచ్‌ఆర్‌లను కూడా పెంచాలని మండల వైద్యాధికారిణి డా.భావనను కోరారు. వీరివెంట డా.సురేష్, సూపర్‌వైజర్ మాధవస్వామి వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

# వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ

- మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు



**నంద్యాల టెక్కె, 29 మే, ప్రభాతవార్త:** భారతదేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీల్లో సీపీఐ రెండో పార్టీ అని అలాంటి పార్టీని మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని నేషనల్ పీజీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని, స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, పేద, బడుగు, బలహీన, కార్మిక, రైతాంగం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఘనత సీపీఐ పార్టీది అన్నారు. రానున్న రోజుల్లో జరగబోయే శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కేవలం బడాబాబులకు ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను దోచిపెడుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. సీపీఐ పార్టీ బలోపేతానికి విద్యార్థి, యువజన ఉద్యమాలతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు కె.ప్రసాద్, పి.సుంకయ్య, జి.సోమన్న, మోట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు తరలివెళ్లిన సుంకేసుల టిడిపి నాయకుల



**అవుకు రూరల్, మే 29, ప్రభాతవార్త:** కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నంద్యాల జిల్లా అవుకు మండలం సుంకేసుల నుండి టిడిపి శ్రేణులు కైప చంద్రశేఖర్‌రెడ్డి, మంచాల ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈసందరర్భంగా కైప చంద్రశేఖర్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. అందుకే ప్రజలంతా అంతమంది మహానాడుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారన్నారు

# నింగికేగిన ఎరుపు వీరుడు....

- సీపీఎం సీనియర్ నాయకుడు మహానందరెడ్డి మృతి
- మృతిపట్ల సంతాపం తెలియజేసిన ప్రజా సంఘాల నాయకులు



**ఆదోనిలీగల్, మే29, ప్రభాతవార్త:** ఎరుపు వీరుడు నింగికేగాడు. దశాబ్దకాలంగా కార్మిక, కర్షకులకు అండగా ఉండి సమస్యల సాధనకు నిరంతర కృషివలుడు సీపీఎం సీనియర్ నాయకుడు మహానందరెడ్డి మృతిచెందాడు. ఆయన మృతిని సీపీఎం పార్టీ శ్రేణులు జీర్ణియించుకోలేక పోతున్నాయి. ఆయన మరణం బాధాకరమని, మంచి వ్యక్తిని కోల్పోయామని వాపోతున్నారు. సీనియర్ నాయకులు కామ్రేడ్ మహానంద్‌రెడ్డి మృతి సీపీఎం పార్టీకి, కార్మిక ఉద్యమానికి తీరనిలోటని వాపోయారు. ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్‌దేశాయ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు



వెంకటేశులు, సీనియర్ నాయకుడు రామాంజనేయులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ మహానందరెడ్డి ఎన్‌టీసీ మిల్లులో కార్మికుడిగా కొనసాగుతూ కార్మికుల కోసం సీఐటీయూ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై కీలక సభ్యుడిగా కొనసాగుతూ 1990 నుంచి పని చేశారన్నారు. సీపీఎం పార్టీ సభ్యత్వం తీసుకుని నాటి నుంచి నేటి వరకు కార్మిక కర్షకుల కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తూ అత్యంత పోరాటపటిమ, సిద్ధాంత నిబద్ధత, ప్రజల పట్ల అచంచలమైన విశ్వాసం కలిగిన మంచి కార్మిక సంఘం నాయకుడు మహానందరెడ్డి అని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆయన మరణం తీరనిలోటని వారు వాపోయారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు సూరం భాస్కర్‌రెడ్డి, యూటీఎఫ్ నాయకులు గాదిలింగప్ప, నరసయ్యగౌడ్, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రకాష్, రవి, ధర్మరాజు, ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు గోపాల్‌రెడ్డి, నాగేంద్ర, కృష్ణమూర్తి, ఆలూరు నాయకులు నారాయణస్వామి, సీపీఎం పట్టణ మండల కార్యదర్శులు లక్ష్మణ్, లింగన్న, సీనియర్ ఈరన్న, సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, తిప్పన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, వాల్మీకి వెంకటేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# యోగా తోనే మనస్సుకు ప్రశాంతంత చేకూరుతుంది



**గోనెగండ్ల, మే, 29, ప్రభాతవార్త:** యోగాతోనే ప్రతి ఒక్కరికి మనస్సు కు ప్రశాంతంత చేకూరుతుందని ఎంపీడీవో మణిమంజరి ,ఈవోఆర్‌డీ ఆనంతశయన అన్నారు,గురువారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉద్యోగులు,అధికారులు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణిమంజరి మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 21వరకు ఏపీని యోగాంధ్రగా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యోగా, ధ్యానం ద్వార కలిగే లాభాలను ఆమె వివరించారు. త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు మండలాలో ప్రతి గ్రామం నుంచి ఇద్దరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు గ్రామంలోని ప్రజలచే యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార లాభాలు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అంతా జూన్21 లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమలో పలు గ్రామాల కార్యదర్శులు,వెలుగు సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్దతుల ద్వార వ్యవసాయం చేస్తే అధికదిగుబడులు



**గోనెగండ్ల, మే, 29, ప్రభాతవార్త:** రైతులు ఖరీఫ్ సీజన్‌కు సిద్దమవు తున్నారు కావున యాజమాన్య పద్దతుల ద్వార వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మి పెర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని రైతు సేవా కేంద్రంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయన్ని వ్యాపారం కోణం చేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని అలాగే సేంద్రియ ఎరువులు పెట్టి పెట్టుబడులు తగ్గించుకోవాలని కోరారు. పంటలకు ఎంతమోతాదులో ఎరువులు వాడాలో తెలుసుకొని ఉండాలన్నారు. ఇష్టం వచ్చినట్లు రసాయన ఎరువులు వాడితే పంట దిగుబడి తగ్గి రైతుకు నష్టం వస్తుందన్నారు. ఖర్చులు అదుపులో పెట్టుకుంటే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. రైతులు మూస పద్ధతిలో కాకుండా యాజమాన్య పద్ధతుల ద్వార వ్యవసాయం చేయాలని సూచించారు. పంటల్లో ఎదుర్కొనే సమస్యలు తీసుకొవలసిన సమస్యలపై రైతులకు అవగాహన అవసరం అన్నారు. సాయి హెల్త్ కార్డులు,సీసీఆర్‌సీ కార్డులు రైతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డీపీడీ శ్రీలత, ఏడీఏ మహమ్మద్‌ఖాద్రీ, డీఆర్‌సీ ఏడీఏ గిరీష్, డీఆర్‌సీ ఏవో శశిధర్, బనవాసి కో ఆర్డినేటర్ రాఘవేంద్ర, గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి, రైతులు పాల్గొన్నారు.

# వైసీపీ మండల ఎస్సీఎల్ కమిటీ అధ్యక్షునిగా యేసురత్నం



**వెలుగోడు, మే 29, ప్రభాతవార్త:** వైఎస్సా ్ర ర్ కాంగ్రెస్ పార్టీ వెలుగోడు మండల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షునిగా దాసరి యేసురత్నంను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదేశాలతో అదిష్టానం ఎన్నికచేసి ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ తనను మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఎన్నికచేసినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహ్‌రెడ్డికి నా ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్నందుకు పార్టీ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. పార్టీ అదేశాలను అనుసరిస్తు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ కమిటీ అభివృద్ధి కోసం పెద్దల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తామన్నారు. అదేవిధంగా వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్‌కు, ఎంపీపీ లాలం రమేష్‌కు మండల ఉపాధ్యక్షుడు చికెన్ బాబు, శంకర్‌నాయకులకు,ఎంపీటిసి సభ్యులకు, వైఎస్సార్‌పార్టీ మండల నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, వంగాల నాగేశ్వర్‌రెడ్డి, ఇలియాస్ ఖాన్, కాసరపు రాంమోహన్‌రెడ్డిలకు ఎస్సీ సోదరులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి బాటలో వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ

-శరవేగంగా డ్రైనేజీ కాల్వ నిర్మాణం



**వెలుగోడు, మే 29, ప్రభాతవార్త:** వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ అభివృద్ధి బాటలో పయనిస్తుంది యువ సర్పంచ్ వెల్పుల జయపాల్, వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీని అభివృద్ధి పరిచి జిల్లాలోనే ఉత్తమ మేజర్ గ్రామ పంచాయితీగా అవార్డు తీసుకోవడం అందరికి తెలిసిందే గ్రామ పంచాయితీ ఆదాయం పెంచే దిశగా పాతబస్టాండ్ సచివాలయం వద్ద ఉన్న గ్రామ పంచాయితీ స్థలంలో గ్రామ పంచాయితీ నిధులతో రూం నిర్మాణానికి ఆయన శ్రీకారం చుట్టి పనులు శరవేగంగా చేపట్టడం జరిగింది. అదేవిధంగా జామీయా సిరాజుల్ మరదస నుండి మర్కస్ సాహేబ్ నది కాల్వలకు డ్రైనేజీ పనులుచేపట్టారు. సర్పంచ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామ పంచాయితీ అభివృద్ధికి విడుదలయిన నిధులను సకాలంలో ఉపయోయోగించుకొని గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం కృషిచేయడం జరుగుతుందని గ్రామ పంచాయితీ అభివృద్ధి సర్పంచ్ అందిస్తున్న సేవల పట్ల గ్రామ ప్రజలు ఆనందంతో పాటు తమ హార్షాన్ని వ్యక్తం చేశారు

# రాయలసీమ సాగునీటి హక్కులసాధనే లక్ష్యంగా ప్రజాబహిరంగసభ

**- మే31న చలో సిద్దేశ్వరానికి వేలాదిగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జాదశరథరామిరెడ్డి**

**నంద్యాల, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి**
శ్రీశైలం రిజర్వాయరు వద్ద పెద్దగోతిపడినా, అన్నమయ్య ప్రాజెకుట కొట్టుకుపోయినా, అలగనూరు రిజర్వాయరు తెగిపోయినా, గోరుకల్లు రిజర్వాయరు కట్టలు తెగిపోయినా, తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లకు భద్రతలేకున్నా వాటి పటిష్ట భద్రతకై నేటివరకు పాలకుల్లో ఏమాత్రం చలనం లేదని రాయలసమీ సాగునీటిసాధనసమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజాశంకుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా రాయలసీమ సాగునీటిసాధనసమితి నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో మే 31న నిర్వహిస్తున్న ప్రజాబహిరంగసభ సందర్భంగా గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జాదశరథరామిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంటకాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండ ఛిద్రమైపోయాయన్నారు. ప్రపంచవారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపుపొందిన కెసికెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మాణం అయిన తుంగభద్రకాలువ, తుంగభద్ర దిగువ కాలువల హక్కుగా ఉన్న 4,36,000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నేటికి నీరు లభిస్తుండటం రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రశి ంచారు. నాలుగుదశాబ్దాల క్రితం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండప్రాజెక్టులు పాలకుల నిర్లక్ష్యం వలన ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకుండ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలోని అనేక చెరువుల తూముల, అలుగుల, కట్టల అధోగతి పాలైనా వాటి మరమ్మత్తులకు నిధుల మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు, సీడ్, హార్టికల్చర్ హబ్ తదితర అంశాలపై కేవలం ప్రకటనలకే పరిమితమైనారే తప్పప్రజలకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్రవిభజన చట్టంలో వెనుకబడిన జిల్లాలకు ఉన్న ప్రత్యేక ప్యాకేజి కడప ఉక్కు, జాతీయ వయ్వసాయ విశ్వవిద్యాలయం, అనంతపూర్‌లో ఎఐఐఎంఎస్, గుంతకల్లు రైల్వే తదితర అంశాల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టిసీమ ద్వారా ఆదా అయిన కృష్ణాజలాలు రాయలసీమకు ఇవ్వకపోగా రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణాజలాలు శ్రీశైలం ప్రాజెకుట దాటి సముద్రంం పాలవుతున్నా90లక్షల ఎకరాలకు సరిపడే కృష్ణాజలాలను సముద్రంలో పారబోస్తూ రాయలసీమలో హక్కులు ఉన్న ప్రాజెక్టుల క్రింద ఉన్న ఆయకట్టు భూములకు చివరి తడికి నీరు అందించలేక ఎండిపోయే పరిస్థితులతో రైతులు తల్లడిల్లిపోతున్నారన్నారు. రాయలసీమ పంటపొలాలు బీడు భూములుగా మారడంతో రైతులు పొట్టకూటికోసం వలసబాటన రైతుకూలీల దీనస్థితి పాలకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాయలసీమలో 1500కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెడితే వచ్చే ఖరీఫ్ సీజన్లో 10లక్షల ఎకరాల్లో సంవత్సరానికి 10,000కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన చేసే అవకాశం ఉన్నప్పటికి సీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు, రాయలసీమలో కార్యాలయాల ఏర్పాటు అటుంచి ఉన్న కార్యాలయాలను ఎత్తుకుపోతున్నారన్నారు. కీలకమైన కృష్ణానది యాజమాన్య బోర్డు అమరావతిలో ఏర్పాటుచేసుకుంటున్నారన్నారు. లక్షకోట్ల రూపాయల నిధులను అమరావతిలో ఖర్చుపెడుతూ దాన్ని ఆర్థిక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తూ అభివృద్ధి, ఉదో ్యగం, ఉపాధి అవకాశాలన్నీ ఆ ప్రాంతం వారికి కలుగజేస్తూ రాయలసీమ యువతకు ఉపాధి, ఉద్యోగ



అవకాశాలు లేకుండ చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమను మభ్యపరిచే దిశగా గోదావరి-బనకచర్లను చేపట్టడమే కాకుండ, 11ఏళ్ల నుంచి ప్రత్యేక ప్యాకేజి నిధులను అడగకుండ మౌనంగా ఉన్న పాలకులు ఆనిధులను గోదావరి-బనకచర్ల అనుసంధానికి మళ్లించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇంకా ఎన్నేళ్లు మౌనంగా ఉందామని, వెనుకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం పట్ల పాలకుల వైఖరిని ప్రశ్నించేలాగా అందరు చైతన్యవంతులవ్వాలని అన్నారు. రాయలసీమప్రగతి చేపట్టే లాగా పాలకులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరముందన్నారు. ప్రతిగడప నుంచి సిద్దేశ్వరానికి కదలిరావాలనా ్నరు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధన ఉద్యమంలో భాగస్వామ్యులై మే 31న సంగమేశ్వరంలో జరిగే ప్రజాబహిరంగసభ విజయవంతానికి ప్రజలు వేలాదిగా తరలిరావాలని

## బస్టాండు పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి

**- సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోనిలీగల్, మే29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండు పరిసరాల్లో పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై గురువారం ఉదయం సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండులో మౌలిక సదుపాయాలు, పార్కింగ్, హోటళ్ల పరిస్థితులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బస్టాండు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు తాగునీటి వసతి మెరుగు పరచాలని, టాయిలెట్లను శుభ్రంగా ఉంచాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. బస్టాండ్‌లో ప్రయివేట్ వాహనాలు అనాదిగా పార్కింగ్ చేయడం గమనించిన సబ్‌కలెక్టర్ పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రయాణికులతో మాట్లాడిన సబ్‌కలెక్టర్ బస్సుల సమయపాలన, సదుపాయాల గురించి ప్రశ్నించారు. ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేసినా టాయిలెట్ల పరిశుభ్రత విషయంలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌కు సూచించారు. అంతేగాక బస్టాండు ఎంట్రెన్స్ మరియు ఎగ్జిట్ వద్ద రోడ్డు పరిస్థితిని పరిశీలించి, సబ్‌కలెక్టర్ తగిన రోడ్డు వసతులు కల్పించాలని ఆదేశించారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ గడువు పొడిగింపు

**కర్నూలు, మే 29, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

## ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం... ఆరోగ్య జాగ్రత్తలు పాటిద్దాం

**: పట్టణంలో ఎయిడ్స్‌పై కళాకారుల ద్వారా అవగాహన**
**: మెరిబా స్వచ్ఛందసేవా సంస్థ నిర్వహకులు జూలిఫికర్**



**ఆత్మకూరు, మే29, ప్రభాతవార్త:**
ఎయిడ్స్‌ను నిర్మూలించి ఆరోగ్య జాగ్రతలు పాటించే విదంగా మెరిబా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాతబస్టాండ్‌లో శంబు ప్రసాద్ కళాజాత బృందంతో హెచ్ఐవి ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెరిబా సంస్థ న్విహకులు జూలిపికర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నియంత్రణ సంస్థ జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆదేశాలతో ఈ కార్యక్రమాని చేపట్టడం జరిగిందని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ రాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాది గ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో అందరితో పాటు కలసి జీవించే విదంగా హోక్కు ఉంటుందని వివరించారు. క్షయవ్యాది నిర్మూలన సుఖవ్యాదులు, చికిత్సపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సుఖ వ్యాదులు నిర్మూలించేందుకు కండోమ్ యొక్క ఉపయోగాలను తెలిపారు. 2017లో టోల్ ప్రీ నెంబరు 1097 ప్రజలో అవగాహన కల్పించేందుకు జంగం శ్రీనివాసులు కళాబృందం ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావడం జరిగిందని వివరించారు. ఈ కార ్యక్రమంలో మెరిబా సిబ్బంది రాజు, లక్ష్మినర్సమ్మ, అరుణకుమారి, మారుతమ్మ, హబిబుల్లా, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## విజయవంతంగా ముగిసిన సిల్వర్‌సెట్-2025-26

**కర్నూలు విద్య, మే 29, ప్రభాతవార్తః**
క్లస్టర్‌యూనివర్శిటి కర్నూలు సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు నిర్వహించిన సిల్వర్‌సెట్ విజయవంతంగా ముగిసింది. మొత్తం 7 పరీక్షా కే ంద్రాల్లో 90 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. కర్నూలులోని జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మిగనూరులోని సెయింట్ జాయింట్స్ ఇంజనీరింగ్ కళాశాలల్లో మొత్తం 94 శాతం విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. కర్నూలులోని ఎమ్మిగనూరులో పరీక్షా కేంద్రాలను క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, డీన్ ఇంచార్జ్ అకాడమిక్ డా.మహమ్మద్ వాయిజ్ సందర్శించి పరీక్ష నిర్వహణ సమర్థవంతంగా జరిగేటట్టు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.



## సాయి నగర్ లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

**ఆదోని మే 29 ప్రభాతవార్త.**
పట్టణ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న శ్రీ సాయి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వాటికి విద్యుత్ తీగల ఏర్పాటు చేయకుండా కాలనీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆ కాలనీలో విద్యుత్ తీగలు ఏర్పాటు చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్, జిల్లా సమితి సభ్యులు వీరేష్ ,మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి బసాపురం గోపాల్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి అంజిత్ గౌడ్ , తదితరులు విద్యుత్ అధికారులకు హెచ్చరించారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయము నందు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి సుదర్శన్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఆ కాలనీలో ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అయినప్పటికీ అందులో 50 మంది నిరుపేద కుటుంబాలు కొన్ని నెలలుగా పూరి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని వారికి సరైన విద్యుత్ సౌకర్యం లేనందున రాత్రి సమయంలో




వీధి దీపాలు లేకపోవడంతో అక్కడ నివసిస్తున్న కాలనీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతులు పెట్టుకుని కాపురాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో మురికి.కాలువలు, సిసి రోడ్లు , మౌలిక వసతులు లేకపోవడంతో రాత్రి సమయంలో విష పురుగులు సంచరిస్తూ కాలనీ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజలకు ప్రాణా నష్టం జరిగితే దానికి విద్యుత్ అధికారులే బాధ్యత వాయించాల్సి వస్తుందని గుర్తు చేశారు. కాలనీలో విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది లేనిపక్షంలో సోమవారం రోజు కాలనీ ప్రజలతో మమేకమై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయము దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ విజయ్ బేల్దర్ రాముడు రమేష్ కుమార్ సిపిఐ నాయకులు నరసింహులు కిరణ్, జయమ్మ మహాలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహానాడుకు భారీగా తరలివెళ్లిన టిడిపి అభిమానులు



**కొలిమిగుండ్ల, మే 29, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని గ్రామాల నుండి కొలిమిగుండ్ల నుండి ఉలువల నరసింహుడు, ఉలవల అందె రాము, ఉలువల ప్రసాద్, బొట్టుస్వామి, బిజ్జం భాస్కర్‌రెడ్డి మరియు కొండమ్మ వీరి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల నుండి టిడిపి అబిమానులు కడప జరిగే మహానాడుకు భారీగా తరలివెళ్లారు. అలాగే మండలంలోని కనకాంద్రిపల్లె విఆర్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. అదేవిధంగా పెట్నికోట గ్రామం నుండి గొంగటి వుశేన్ ఆద్వర ్యంలో భారీగా తరలివెళ్లారు. అదేవిధంగా చింతలాయపల్లె నుండి అంబటి జయలక్ష్మీ ్మరెడ్డి ఆధ్వర్యంలో వాహనాలుల్లో తరలివెళ్లారు. అంకిరెడ్డిపల్లె గ్రామం నుండి నంద్యాల రామేశ్వర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో బారీగా తరలివెళ్లారు. బెలుం గ్రామం నుండి పోతిరెడ్డి రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఇటిక్యాల, మీర్జా పురం కల్వటాల, తిమ్మనాయుని పేట, కోటపాడు, నాగిశెట్టిపల్లి, కమ్మవారి పల్లి, కోర్నపల్లి, ఉమ్మాయిపల్లి, మండలంలోని తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు మహానాడుకు తరలివెళ్లారు.



## పారా రోయింగ్ పోటీల్లోప్రతిభ

**ప్యాపిలి మే 29ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణానికి చెందిన కొంగనపల్లె వెంకటనారాయణ పారా రోయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. ఈనెల 26 నుంచి 30 వరకు జరిగిన ఏషియన్ ఇండో రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలను సాధించినట్లు తెలిపారు. ఏడు దేశాల క్రీడాకారులు పాల్గొన్న పోటీలలో రెండు కిలోమీటర్ల వేగాన్ని 7.5 నిమిషాలు, 500 మీటర్ల దూరాన్ని 1.30 సెకండ్ల వ్యవధిలో చేరుకుని ప్రతిభను కనబరిచారు. థాయిలాండ్ లోని పటాయ లో జరిగిన రోయింగ్ పోటీలలో సింగిల్స్ విభాగంలోరెండు బంగారు పతకాలు సాధించారు. రోయింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన కొంగనపల్లె వెంకటనారాయణకు ప్యాపిలి ప్రజలు అభినందనలు తెలిపారు.



## రీ సర్వే వేగవంతం చేయాలి



**కొత్తపల్లె, మే 29, ప్రభాతవార్తః**
గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే వేగవంతం చేయాలని తహాశీల్దార్ ఉమా రాణి రెవిన్యూ సిబ్బందికి సూచించారు. ఆమె గురువారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో ఉన్న సచివాలయంలో రీసర్వే రికార్డులను తనిఖీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈసర్వేలో భాగంగా ముసలిమడుగు గ్రామంలో గత కొన్నిరోజుల క్రితం ప్రారంభమైన రీసర్వే పనులు పకడ ్బందిగా చేయాలన్నారు. రీ సర్వే జరుగుతున్న ప్రదేశానికి సమీపంలో ఉన్న రైతులందరు వెళ్లి అధికారులకు సహకరించాలన్నారు. రీ సర్వే వల్ల రైతుల పొలాలను కొలిచి హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విఆర్వో రామసుబ్బయ్య, సర్వేయర్లు ఉన్నారు.

## సారా రహిత గ్రామాలుగా మార్చడమే ప్రభుత్వఉద్దేశ్యం

**- ఏఈఎస్ రాముడు**



**అవుకు రూరల్, మే 29, ప్రభాతవార్తః**
సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఈఎస్ రాముడు గురువారం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగానే అసిస్టెంట్ కమిషనర్ నంద్యాల జిల్లా ఎక్సైజ్ అఫీసర్ అదేశాల మేరకు నంద్యాల జిల్లా అవుకు మండలం కొండనాయుని పల్లె, టిక్కేలపల్లి తాండలో గురువారం దాడులు నిర్వహించడం జరిగింది. ఈదాడుల్లో సారాకు పనివచ్చే 800 లీటర్ల బెల్లం ఊటను మరియు కొండనాయుని పల్లి నందు జగ్గారెడ్డి స్వామి నందు 800 లీటర్ల ఎఫ్‌జే వాస్ మరియు 10 లీటర్ల సారాను, చెన్నారెడ్డి చెరువు వద్ద 1300 లీటర్ల బెల్లం ఊటను కొనుగోని ధ్వంసం చేయడం జరిగింది. మన్నెనాయక్ తాండ నందు 400 లీటర్ల బెల్లం ఊటన ధ్వంసం చేయడం జరిగింది. ఈదాడుల్లో ఈఎన్ఎఫ్‌టి టీమ్ ఎస్ కృష్ణ, సిఐ వారి సిబ్బంది ఈఎస్‌టిఎఫ్ ఎస్ఐ రమేష్ బాబు వారి సిబ్బంది నంద్యాల సిఐ వారి సిబ్బంది, కోవెలకుంట్ల సిఐ వారి సిబ్బంది ఈదాడుల్లో పాల్గొన్నారు.

## జూన్ 1నుంచి రేషన్ డీలర్లు నిత్యావసర సరుకుల పంపిణికి సిద్దం చేయండి

**రేషన్‌కార్డు కలిగిన ప్రతి లబ్దిదారునికి చౌకదుకాణాల ద్వారా సరుకులు పంపిణి : ఆత్మకూరు తహాశీల్దార్ రత్నరాధిక**

**ఆత్మకూరు, మే29, ప్రభాతవార్త:**
జూన్ 1వతేది నుంచి రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారునికి చౌకదుఖాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి చేసేందుకు రేషన్ డీలర్లు సిద్దంగా ఉండాలని ఆత్మకూరు తహాశీల్దార్ రత్నరాధిక తెలిపారు. గురువారం పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పని సరిగ్గా పాటించాలని గుర్తు చేశారు. రేషన్ డీలర్లు పంపిణి చేసే నిత్యావసర సరుకులో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా సరుకులు సక్రమంగా పంపిణి చేయాలని ఆదేశించారు. ఏవైన డీలరులకు సమస్యలుంటే వెంటనే తహాశీల్దార్ దృష్టికి తీసుకోని రావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణాల వరకు రేషన్ డీలరుల ద్వారా బియ్యం పంపిణి చేయడం జరుగుతుందనే విషయాని గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడంలో రేషన్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది ముందుండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా రేషన్ కార్డు కలిగిన ఉన్న ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం అందించే సబ్సీడి నిత్యావసర సరుకులను పంపిణి చేసే దిశగా పాత పద్దతిలోనే



అమలు చేయడం జరిగిందన్నారు. ఇంటింటి తిరిగే వాహనాలను రద్దు చేసి చౌకదుఖాణాల ద్వారా రేషన్ డీలరుల ఆద్వర్యంలో అందించే రేషన్ నిత్యావస సరుకులను ప్రజలకు అందించే విదంగా డీలర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి తహాశీల్దార్ మనోహార్, ఆంజనేయులు, డీలరుల అసోసియేషన్ అధ్యక్షులు శివప్రసాద్‌రావు, డీలర్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## వేరుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**- ఏఓ సురేష్‌బాబు**

**దేవనకొండ, మే29, ప్రభాతవార్త;**
ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) సురేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 30 కేజీల ప్యాకెట్ ధర రూ.1686 ఉండగా, ఒక పాసు పుస్తకానికి మూడు బ్యాగులు అందిస్తామన్నారు. కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు.

